# నిలోఫర్ కేఫ్‌లో మంత్రి కేటీఆర్ సందడి

- పలు కుటుంబాల సభ్యులతో ముచ్చటించిన తీరు ఆశ్చర్యకరం
- ప్రభుత్వ తీరు, నగర వాతావరణంపై పలు కుశల ప్రశ్నలడిగిన మంత్రి



హోటల్‌లో చాయ్ తాగుతూ సందర్శకులతో ముచ్చటిస్తున్న మంత్రి కేటీఆర్

సిటీబ్యూరో, నవంబర్ 14(నమస్తే తెలంగాణ): అధికారిక కార్యక్రమాలతో పాటు ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా ఉంటున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీ రామారావు నిలోఫర్ కేఫ్‌లో సందడి చేశారు. ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చే సందర్భంగా నిలోఫర్ కేఫ్‌కు వచ్చిన మంత్రి కేటీఆర్ అక్కడ ఉన్న ప్రజలతో మాట్లాడారు. కేఫ్‌లో చాయ్ తాగుతున్న పలు కుటుంబాలతో ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు మంత్రి కేటీఆర్‌పై, ప్రధానంగా హైదరాబాద్ అభివృద్ధిపైన ప్రశంసలు కురిపించారు. హైదరాబాద్‌లో ఉన్న శాంతి భద్రతలు, అభివృద్ధి అద్భుతంగా ఉన్నాయన్నారు. బెంగళూరులో పనిచేస్తున్న యువకుడి కుటుంబంతో మంత్రి కేటీఆర్ మాట్లాడారు. బెంగళూరు నుంచి తన కుటుంబంతో గడిపేందుకు వచ్చిన ప్రతిసారి హైదరాబాద్ నగరం వినూత్నంగా కనిపిస్తున్నదని, ప్రధానంగా గత పదేండ్లలో నగరం అద్భుతంగా మార్పు చెందిందని చెప్పారు. దశాబ్దాల క్రితం వారణాసి నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన తమకు నగరంలో వచ్చిన మార్పు సంతోషంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ కలిసి జీవించే వాతావరణాన్ని కలిగి ఉందని పేర్కొన్నారు. ఆ తర్వాత పలువురు మహిళలతో మంత్రి కేటీఆర్ సంభాషించారు. తన కొడుకుకు కేటీఆర్ అంటే ప్రత్యేక అభిమానమని ఓ మహిళ తెలిపారు. మహిళలతో సంభాషిస్తున్న సందర్భంగా మంత్రి కేటీఆర్ వారి కుటుంబ నేపథ్యం ప్రభుత్వ పని తీరు పట్ల వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత మైనార్టీ కుటుంబంతో ముచ్చటించిన కేటీఆర్.. వారి నుంచి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ నగరం అద్భుతంగా ఉన్నదన్నారు. ప్రధానంగా మత ఘర్షణలు లేకుండా అందరికీ అన్ని అవకాశాలు అందిస్తున్న తీరు పట్ల మైనార్టీ కుటుంబం ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేసింది. మంత్రి కేటీఆర్ ఒక సాధారణ వ్యక్తిలాగా చాయ్ తాగుతూ పలువురితో సంభాషించడం చాలా మందిని ఆకట్టుకున్నది. కేటీఆర్‌తో పలువురు సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు.

# దమ్మున్న నాయకుడు తలసాని..

- **ఇటువంటి ఎమ్మెల్యే మీకు ఉండడం మీ అదృష్టం..**
- **అల్లాద్దీన్ కోఠి బహిరంగ సభలో హోం మంత్రి మహమూద్ అలీ**



బస్తీలో జరిగిన బహిరంగ సభలో అభ్యర్థి తలసానితో కలిసి మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

అమీర్‌పేట్, నవంబర్ 14: ప్రజా ప్రయోజనాల దృష్ట్యా దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలంటే నాయకులకు తెగువ అవసరమని, అటువంటి తెగువ ఉన్న నాయకుడు తలసాని శ్రీనివాస్ యాదవ్ అంటూ హోంమంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఏ స్థాయికైనా వెళ్లే దమ్ము, ధైర్యం, మంచి లక్షణాలున్న శ్రీనివాస్ యాదవ్ మీకు ఎమ్మెల్యేగా ఉండటం మీ అదృష్టమని అల్లాద్దీన్ కోఠిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో పేర్కొన్నారు. మంగళవారం సనత్‌నగర్ డివిజన్‌లోని అల్లాద్దీన్ కోఠి బస్తీలో బీఆర్‌ఎస్ అభ్యర్థి తలసాని శ్రీనివాస్ యాదవ్ బస్తీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం, బస్తీ కమ్యూనిటీ హాల్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభలో హోం మంత్రి మాట్లాడుతూ నిరుపేద మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్య అందుబాటులోకి వచ్చేలా చేసింది సీఎం కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వమేనని అన్నారు. మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కుట్టుబడి ఉన్నారన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఓ ముస్లిం వ్యక్తికి అత్యంత కీలకమైన రెవెన్యూ, హోం మంత్రి హోదాలిచ్చిన చరిత్ర లేదన్నారు. లక్షలాది నిరుపేదల ముస్లిం ఆడపిల్లల వివాహాలకు షాదీ ముబారక్ పథకం కింద ఆర్థికంగా చేయూతనందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. తన నియోజకవర్గ పరిధిలోని ముస్లిం యువతుల వివాహాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చేలా మంత్రి తలసాని అందిస్తున్న చేయూత మరువలేనిదన్నారు. నియోజకవర్గం పరిధిలో మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిన తలసాని శ్రీనివాస్‌యాదవ్ గెలుపునకు ప్రతి మైనార్టీ ఓటరు బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ మసీ ఉల్లాఖాన్, కార్పొరేటర్ కొలను లక్ష్మిరెడ్డి, బస్తీ అధ్యక్షులు కరీం లాలా, బీఆర్‌ఎస్ నాయకులు ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.


पंजाब नैशनल बैंक | పంజాబ్ నేషనల్ బ్యాంక్

pnb Oriental United Together for the better

8-1-292/1&2, శివాజీ నగర్, R.P. రోడ్ (D.No.0421),
సికింద్రాబాద్-500003. ఫోన్ : 040-27702898/27700910,
ఇ-మెయిల్ : bo0421@pnb.co.in

**డిమాండ్ నోటీసు**

**దిగువ వారికి: రుణగ్రహీత(లు): శ్రీ సుధీర్ రెడ్డి గోలి (ప్రాతినిధ్యం వహించు GPA హోల్డర్ శ్రీ రామ్ రెడ్డి మర్ల)**, ఇం.నం. 3-12-92/143 & 144, ప్లాట్ నం. 143 & 144, సర్వే నం. 66/12, వార్డ్ నం.3, బ్లాక్ నం. 12, రాక్ టౌన్, మున్సూరాబాద్ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా-500035. **శ్రీమతి జ్యోతిరెడ్డి గిట్ట, భర్త శ్రీ సుధీర్ రెడ్డి గోలి (ప్రాతినిధ్యం వహించు GPA హోల్డర్ శ్రీ రామ్ రెడ్డి మర్ల)** ఇం.నం. 3-12-92/143 & 144, ప్లాట్ నం. 143 & 144, సర్వే నం. 66/12, వార్డ్ నం.3, బ్లాక్ నం. 12, రాక్ టౌన్, మున్సూరాబాద్ గ్రామం, సరూర్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా-500035. **శ్రీ సుధీర్ రెడ్డి గోలి** పాస్‌పోర్ట్ నం. 487683073. **శ్రీమతి జ్యోతి రెడ్డి గిట్ట**, పాస్‌పోర్ట్ నం. 486678737, 8840, ఫాల్స్ వ్యూ రోడ్, అనతెఇమ్, కాలిఫోర్నియా, USA-92808. **శ్రీ సుధీర్ రెడ్డి గోలి, 8840,** ఫాల్స్‌వ్యూ రోడ్, అనతెఇమ్, కాలిఫోర్నియా, USA-92808. **శ్రీ రామ్ రెడ్డి మర్ల**, ఇం.నం. 11-13-502/501, వివేక్ విల్లా అపార్ట్‌మెంట్స్, యాదవ్ నగర్ కాలనీ, సరూర్ నగర్, రంగారెడ్డి జిల్లా - 500035.

డియర్ సర్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2), క్రింద నోటీసు

**శ్రీ సుధీర్ రెడ్డి గోలి, శ్రీమతి జ్యోతి రెడ్డి గిట్ట & శ్రీ రామ్‌రెడ్డి మర్ల** ద్వారా అకౌంట్ నం. 042100NC00017415 రుణసదుపాయాలు వినియోగించుకొనుటకు సంబంధించి:

**శ్రీ సుధీర్ రెడ్డి గోలి, శ్రీమతి జ్యోతి రెడ్డి గిట్ట & శ్రీ రామ్‌రెడ్డి మర్ల** అయిన మీరు మా R.P. రోడ్ శాఖ నుండి దిగువ రుణ సదుపాయాలు వినియోగించుకున్నారు.

| క్ర. సం. | సదుపాయం | పరిమితి (రూ.) | 27.10.2023 నాటికి మిగులు బకాయి |
|---|---|---|---|
| 1 | టర్మ్ లోన్-హౌసింగ్ లోన్ | రూ.3,42,00,000/- | రూ. 2,91,84,136.50 |

వాయిదాలు/వడ్డీ/అసలు బకాయి తిరిగి చెల్లించని కారణంగా భారతీయ రిజర్వు బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు **27.10.2023 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది.**

27.10.2023 నాటికి బ్యాంక్‌కు బకాయి **రూ. 2,91,84,136.50 (రెండు కోట్ల తొంబై ఒక్క లక్షల ఎనభై నాలుగు వేల నూట ముప్పై ఆరు రూపాయల యాభై పైసలు మాత్రమే)** మరియు పూర్తిగా చెల్లించు వరకు 28.10.2023 నుండి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా (ఇకపై సెక్యూర్డ్ రుణంగా పిలువబడుతుంది)

**పై సదరు సదుపాయాల క్రింద** బకాయిని సెక్యూర్ చేయుటకు మీరు ఇతర **అంశాలతో పాటు దిగువ** ఆస్తులు/అస్సెట్లకు సంబంధించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించారు.

**ఫెసిలిటీ : టర్మ్‌లోన్ - హోమ్ లోన్**

**సెక్యూరిటీ: ప్రైమరీ: శ్రీ సుధీర్ రెడ్డి గోలి & శ్రీమతి జ్యోతి రెడ్డి గిట్ట పేరున** గల ఆస్తి, రంగారెడ్డి - 500035, ఎల్.బి.నగర్ మున్సిపాలిటీ, సరూర్ నగర్, మన్సూరాబాద్ గ్రామం, రాక్ టౌన్ వద్ద గల 622 చ.గజాలు లేదా 519.99 చ.మీటర్ల విస్తీర్ణం బ్లాక్ నం. 12, వార్డ్ నం. 3, సర్వే నం. 66/12లో ప్లాట్ నం. 143 & 144పై నంబర్ 3-12-92/143 & 144 కలిగిన నివాస ఇల్లు యొక్క EM. **ఇల్లు సరిహద్దులు: ఉత్తరం:** 40 అ.వెడల్పు రోడ్, **దక్షిణం:** ప్లాట్ నం. 145, **తూర్పు:** 30అ. వెడల్పు రోడ్, **పడమర:** ప్లాట్ నం. 157 & 158.

ఈ నోటీసు తేది నుండి 60 రోజులు (అరవై రోజులు)లోగా పూర్తిగా చెల్లింపు వరకు కాంట్రాక్టెడ్ రేట్ వంతున 28.10.2023 నుండి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో రూ. 2,91,84,136.50 (రెండు కోట్ల తొంబై ఒక్క లక్షల ఎనభై నాలుగు వేల నూట ముప్పై ఆరు రూపాయలు యాభై పైసలు మాత్రమే)ల మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు కోరబడుతున్నారు. లేనియెడల చట్టం క్రింద లభించే ప్రకారం బ్యాంక్ అన్ని హక్కులను వినియోగించుకొనుటయే కాకుండా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై సదరు చట్టంగా రిఫర్ చేయబడుతుంది)లోని సెక్షన్ 13(4) క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ఏవేని లేదా అన్ని అధికారాలను బ్యాంక్ వినియోగించుకుంటుంది. మీ ద్వారా సెక్యూర్డ్ రుణం తిరిగి చెల్లించని సందర్భంలో బ్యాంక్ ద్వారా ఎన్‌ఫోర్స్‌చేయదగిన సెక్యూర్డ్ ఆస్తులు వివరాలు పైన ఇవ్వబడినవి.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవల్సిందిగా మీకు తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 13(3) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తరువాత బ్యాంక్ ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా పైన తెలిపిన ఏవేని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా బదిలీ చేయరాదు.

సదరు చట్టం క్రింద ఏర్పాటుచేయబడిన విధంగా ఈ చట్టబద్ధం ఉత్తర్వు/నిరోధంలోని ఏదేని ఉల్లంఘన నేరం అవుతుందని కూడా మీకు తెలియజేయడమైది.

ఏ కారణం వల్లనైనా సెక్యూర్డ్ ఆస్తులు వ్యాపారం యొక్క సాధారణ పద్ధతిలో అమ్మిన లేదా లీజుకు ఇచ్చినట్లయితే అమ్మకం ప్రొసీడింగ్స్ లేదా రాబట్టుకున్న ఆదాయం బ్యాంక్‌కు డిపాజిట్/చెల్లించవలెను. అటువంటి రియలైజేషన్/ఆదాయం కలిగిన అకౌంట్‌లో జమచేయాలి.

* ఇతర సక్యూర్డ్ ఆస్తుల అమలుకు మేము హక్కులు కలిగి ఉన్నాయి.

ఈ నోటీసు క్రింద ఈ డిమాండ్‌ను పాటించగలరు మరియు అనిశ్చితనంతటినీ నివారించగలరు. ఒక వేళ పాటించనట్లయితే అన్ని వ్యయాలు మరియు పర్యవసానాలకు మిమ్ములను బాధ్యులను చేస్తూ తదుపరి అవసరమైన చర్య తీసుకోబడుతుంది.

విషయం ఏదైనప్పటికీ DRT/న్యాయస్థానం సమక్షంలో చట్టపరమైన చర్యను తీసుకొనుటకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయబడింది.

తేది: 30.10.2023
ప్రదేశం: హైదరాబాద్

సం/- (చపిడి సురేందర్ బాబు) చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి,
పంజాబ్ నేషన్ బ్యాంక్ తరపున



మన రాష్ట్రం మన పత్రిక

నమస్తే తెలంగాణ

Telangana Today

FOR LOCAL TO GLOBAL NEWS

పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.

| | | | |
|---|---|---|---|
| అబిడ్స్ | :9182777710 | ఉప్పల్ | :9182777697 |
| అమీర్‌పేట్ | :9182777684 | సికింద్రాబాద్ | :9182777694 |
| చిక్కడపల్లి | :9182777709 | కంటోన్మెంట్ | :9182777695 |
| చార్మినార్ | :9182777275 | కుత్బుల్లాపూర్ | :9182777682 |
| రాజేంద్రనగర్ | :9182777210 | కూకట్‌పల్లి | :9182777681 |
| ఎల్.బి.నగర్ | :9182777707 | శేరిలింగంపల్లి | :9182777746 |
| మలక్‌పేట్ | :9182777693 | తార్నాక | :9182777697 |
| మహేశ్వరం | :9182777703 | మల్కాజ్‌గిరి | :9182777702 |

బంజారాహిల్స్: 8096677689, 9848077857


## రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా డా. ఎస్ఎన్ సిన్హా



సిటీబ్యూరో, నవంబర్ 14(నమస్తే తెలంగాణ) : జాతీయ పోషకాహార సంస్థలో సీనియర్ సైంటిస్ట్‌గా సేవలందిస్తున్న డా. ఎస్ఎన్ సిన్హా ప్రతిష్ఠాత్మకమైన రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా ఎంపికయ్యారు. ఆహార భద్రతలో ఎరువులు, రసాయనిక కాలుష్యకారకాల ప్రభావం, మలేరియా చికిత్సలో అవసరమైన రసాయనిక సమ్మేళనాలు, కార్బొనేట్రెడ్ ద్రావణాలు, రసాయనిక అవశేషాలను తగ్గించడం వంటి అంశాలపై ఆయన చేసిన పరిశోధనలు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాయి. దీంతో 2023 సంవత్సరానికి గాను యూకేకు చెందిన రాయల్ సొసైటీ ఆఫ్ కెమిస్ట్రీ ఫెలోగా ఎంపిక చేసింది.


sf | సుందరం హోమ్

**నమోదిత కార్యాలయం:** నెం. 21, పటుల్లాస్ రోడ్, చెన్నై- 600 002.
**కార్పొరేట్ కార్యాలయం:** సుందరం టవర్స్, నెం. 46, వైట్స్ రోడ్, చెన్నై-600 014.

**శాఖ కార్యాలయం:** డోర్ నెం. 1-118/31, ప్లాట్ నెం. 31, II ఫ్లోర్, రోహిణీ లేఅవుట్ (సైబర్ టవర్ ఎదురుగా), మాధాపూర్, హైదరాబాద్-500 081, ఫోన్: 040-23119847.

**డిమాండ్ ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3 క్రింద)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మీలోని ప్రతి ఒక్కరిపై కంపెనీ చర్యలు చేపట్టడం జరుగుతుందని దిగువ వివరించిన పార్టీలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద రిజిస్టర్డ్ పోస్ట్ అక్నాలెడ్జ్‌మెంట్ డ్యూ ద్వారా మీలోని ప్రతి ఒక్కరికి విడిగా పంపబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినవి. అందువలన ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజుల్లోగా మీరు బకాయి మొత్తాన్ని ఉమ్మడిగా మరియు విడివిడిగా చెల్లించాల్సిందిగా ఇందుమూలంగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో కంపెనీ సదరు చట్టం క్రింద పేర్కొన్న విధంగా వడ్డీ మరియు వ్యయాలతో తమ బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన ఆస్తులపై ముందుకు సాగుతుంది. కంపెనీకి లభించే ఏదైనా ఇతర పరిష్కారానికి ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ ప్రకటన మీకు ఉద్దేశించబడినదని తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు & చిరునామా | ఫైల్ నెం. మొత్తం (బకాయి రూ.) | స్థిరాస్తి వివరణ |
|---|---|---|---|
| 1 | **శ్రీ ఇంద్రావతి కాలూరి (రుణగ్రహీత)**, ప్లాట్ నం. 102, HIG-265, పద్మజ ఆర్కేడ్, 6వ ఫేజ్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **శ్రీమతి మర్రిపాలెపు వి. కమలాకర్ (సహ-రుణగ్రహీత)**, ప్లాట్ నం. 102, నం. 265, వసంత్ నగర్, KPHB కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. | **ఫైల్ నం. HTC20230003, రూ . 50,01,999/-** (29-10-2023 నుండి సాలీనా 24% వంతున వడ్డీ)+ భవిష్యత్ వడ్డీ+ చట్టబద్ధ ఖర్చులు+ న్యాయపరమైన వ్యయాలు +అనుషంగిక ఛార్జీలు. | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి గ్రామం మరియు మండలం వద్దగల సర్వే నంబర్లు 28, 29 మరియు 30లో నం. 85 మరియు 88 కలిగిన ప్లాట్‌పై నిర్మించిన SKC భవానీ రెసిడెన్సీ, 35.76 చ.గజాల (525 చ.గజాల మొత్తంలో) విస్తీర్ణపు భూమి అవిభాజ్యవాటాతో సహా 80 చ.అడుగుల కార్ పార్కింగ్ ఏరియా మరియు 1550 చ.అడుగులు (కామన్ ఏరియా కలుపుకుని) బిల్టప్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్‌లో సెమీ ఫినిష్డ్ ఫ్లాట్ నం. G-1 యావత్తూ మరియు **సరిహద్దులు: భూమి సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నం. 84 & 89, దక్షిణం: ప్లాట్ నం. 86 &87, తూర్పు: 30 వెడల్పు రోడ్, పడమర: 20 వెడల్పు రోడ్, **గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నం. G-1 సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఖాళీ, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ. ఇది టైటిల్ డీడ్ నెం. 12949/2022, SRO కుత్బుల్లాపూర్‌లో మరింత పూర్తిగా మరియు ప్రత్యేకంగా వివరించబడినది. |

తేది : 29/10/2023

సుందరం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున,అధీకృత అధికారి.